నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
యాదాద్రి భువనగిరి
బుధవారం 22 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 22, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు : 12
PAGES

'2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో నా వెంట నడిచిన మంచి కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు జగదీశ్‌రెడ్డి. ఆయన్ని జారవిడుచుకోవద్దు. రెండు సార్లు మంత్రిగా ఉంటూ భారీ పనులు చేసిన జగదీశ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి. ఆయన అడుగుతున్నవే కాదు, అంతకంటే ఎక్కువే ఇస్తా. ఆయనకు మళ్లీ ఉన్నత స్థానం కల్పిస్తా'అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. సూర్యాపేట, తుంగతుర్తికి నీళ్లు రాకుండా చేసిన కాంగ్రెస్‌ను బండకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. సూర్యాపేటలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సూర్యాపేటనే కాదు, ఈ సారి కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కి 12 స్థానాలు బీఆర్ఎస్ గెలువబోతున్నదని తెలిపారు. తొమ్మిదిన్నరేండ్లలో జగదీశ్‌రెడ్డి చేసిన మంచి పనుల్లో ఒక్కటైనా గతంలో ఒక్క కాంగ్రెస్ మంత్రి అయినా చేసిండా అనేది ఆలోచించాలన్నారు. బలుపు మాటలు మాట్లాడుతున్న ఆ పార్టీ నాయకులను ఓటుతో దిమ్మె తిరిగేలా దెబ్బ కొట్టాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ సభతో సూర్యాపేట జన జాతరను తలపించింది. సీఎం కేసీఆర్ ప్రసంగిస్తున్నంత సేపూ భారీ స్పందన లభించింది.

*– సూర్యాపేట, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ)*

# జగదీశ్‌ను గెలిపించండి

# ఉన్నత స్థానం ఖాయం

**మంచి కమిట్‌మెంట్ ఉన్న నాయకుడిని జారవిడుచుకోవద్దు**







సూర్యాపేటలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున హాజరైన జనం

**డ్రైపోర్ట్, ఇండస్ట్రియల్ పార్కు లేంది.. ఏదైనా ఇస్తా**

**భారీ పనులు చేసిన జగదీశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలె**

- సూర్యాపేట, తుంగతుర్తికి నీళ్లు రాకుండా చేసిన కాంగ్రెస్‌ను బండకేసి కొట్టాలె
- కాంగ్రెస్ ఫ్లోరైడ్ ఇస్తే.. బీఆర్ఎస్ మంచి నీళ్లు ఇచ్చింది
- ఉమ్మడి జిల్లాలో 12కి 12 అసెంబ్లీ స్థానాలు బీఆర్ఎస్‌వే
- సూర్యాపేట ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్
- జన జాతరను తలపించిన భానుపురి

12లో..

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తుర్కపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు

- యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- కాంగ్రెస్ మాయమాటలు నమ్మి కష్టాలు కొని తెచ్చుకోవద్దు
- నిత్యం ప్రజల మధ్య ఉన్నా.. మరోసారి అవకాశం ఇవ్వండి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

4లో..



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



రాయగిరిలో దళితుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, వేదికపై వంగపల్లి తదితరులు

## దళితుల సమగ్రాభివృద్ధే సీఎం కేసీఆర్ సంకల్పం

**దేశానికే ఆదర్శం దళితబంధు**

**ఓటు బ్యాంకు రాజకీయం చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి**

- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి
- కేసీఆర్ సర్కారుకే దళితుల మద్దుతు
- టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి
- రాయగిరిలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం

5లో..

దళితుల సమగ్రాభివృద్ధికి పాటుపడి వారిలో ఆత్మ గౌరవాన్ని పెంపొందించాలన్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆ లక్ష్యంతోనే దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు వంటి గొప్ప సంక్షేమ పథకానికి రూపకల్పన చేశానని తెలిపారు. మంగళవారం రాయగిరిలో దళితులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లితో కలిసి ఎమ్మెల్యే పైళ్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు దళితులను ఓటు బ్యాంకుగానే చూశారని, ఇప్పుడు కూడా నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అలాంటి వారికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అర్హులైన ప్రతి దళితుడికీ దళిత బంధు అందిస్తామని చెప్పారు. టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి మాట్లాడుతూ దేశంలోనే దళితుల అభ్యున్నతికి ప్రాధాన్యతను కల్పించిన నాయకుడు సీఎం కేసీఆర్ తప్ప మరెవ్వరూ లేరన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్న కేసీఆర్ సర్కారుకు దళిత బిడ్డలంతా అండగా నిలువనున్నట్లు స్పష్టంచేశారు.

*– భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 21*